# మానవత్వం చాటుకున్న సదానందం

**-దొరికిన బ్యాగ్‌ను బాధితుని అప్పగింత -**



**జనోదయ, మందమర్రి జనవరి 28:**
పట్టణంలోని మార్కెట్ పద్మశాలి సంఘం యూత్ నాయకులు బండారి సదానందం తనకు దొరికిన బాగ్‌ను బాధితునికి బుధవారం అందచేసి మానవత్వాన్ని చాటుకున్నారు. పట్టణం లోని 3 వ జోన్ కు చెందిన గూడెపు రాకేష్ తన ఐడి కార్డ్స్ నగదు తో కూడిన బ్యాగ్ పోగొట్టుకోగా ఈ బ్యాగ్ దొరికిన సదానందం బ్యాగ్ ను తెరిచి చూడగా అందులో ఐడి కార్డ్స్, నగదు ఉండగా ఐడి కార్డు వివరాల ఆధారంగా సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఇది గమనించిన బాధితుడు సదానందం కలిసి తన బ్యాగ్ వివరాలు తెలుపగా బ్యాగ్‌ను అందచేశారు. తనకు దొరికిన బాగ్‌ను అందులోని వివరాల ఆధారంగా బాధితునికి అందించిన యువకున్ని పట్టణంలోని ప్రముఖులతో పాటు పద్మశాలి సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి దావనపల్లి తిరుపతి ప్రత్యేకంగా అభినందించారు.

# బాధితునికి అండగా నిలిచిన ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ

**-నిత్యావసర సరుకులు పంపిణీ -**

**జనోదయ, మందమర్రి జనవరి 28:**
అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది ఇంటికే పరిమితమైన బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందజేసి అండగా నిలిచారు పట్టణం లోని ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు. పట్టణం లోని గాంధీ నగర్‌కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన గంధం సురేష్ అనారోగ్యంతో బాధపడుతు వైద్య చికిత్స పొంది ఇంటికే పరిమితమయ్యాడు.ఇంటి పెద్ద దిక్కు అనారోగ్యంతో ఇంటికే పరిమితం కాగా ఉపాధి లేక కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు బుధవారం దాతల సహకారంతో బాధిత కుటుంబానికి నిత్యావసర సరుకులు అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అ



ధ్యక్షుడు షేక్ అజీమొద్దీన్, జిల్లా అధ్యక్షులు నందిపాట రాజ్ కుమార్‌లు మాట్లాడారు.బాధితుడు అనారోగ్య కారణాలతో ఇటీవల ఆపరేషన్ జరిగిందని, దీంతో పనికి వెళ్లలేని పరిస్థితి ఉండటం, ఉపాధి లేక కుటుంబ పోషణకు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు అందించిన సమాచారంతో బాధిత కుటుంబానికి దాతల సహకారంతో నిత్యావసర సరుకులు అందించినట్లు తెలిపారు. పట్టణంలోని నిరుపేదలు, అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు తమ సంస్థ నిరంతరం అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. కాగా బాధిత కుటుంబానికి సరుకుల పంపిణీ కోసం సహకరించిన చేసిన సిరిపల్లి దక్షిత్ కుటుంబ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్య క్రమంలో సంస్థ సభ్యులు జావిద్ ఖాన్, జావిద్ పాషా, ఓరం కవి రాజ్, సిరిపెల్లి వంశీ ఉదారి కుమార్, రమేష్, రాము పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని

# పరిశీలించిన కలెక్టర్



**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 28:**
బెల్లంపల్లి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అధికారులు ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని బుధవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సందర్శించారు. మొదటిరోజు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న తీరును సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది అభ్యర్థులకు కావలసిన ధృవీకరణ పత్రాలను సకాలంలో అందజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.






## నిందితుల వివరాల వెల్లడిలో

# గోప్యత ఎందుకో?

**అటవీశాఖ తీరుపై విమర్శలు**

**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 28:**
చుక్కల దుప్పిలను వేటాడిన కేసులో నిందితులకు వివరాలను వెల్లడించకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా బెల్లంపల్లి అటవీ రేంజ్ పరిధిలోని లింగాపూర్, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం పరిసరాల్లో రెండు వేరు వేరు ఘటనల్లో కొంతమంది ముఠాగా ఏర్పడి చుక్కల దుప్పిలను వేటాడి మాంసాన్ని విక్రయించారు. ఈ రెండు సంఘటనలు బెల్లంపల్లి శివారు అటవీ అనుబంధ ప్రాంతాల్లో చర్చనీయాంశమయ్యాయి. దీంతో చుక్కల దుప్పిలను వేటాడిన వ్యక్తుల ముఠాను మంగళవారం రాత్రి బెల్లంపల్లి అటవీ రేంజ్ అధికారులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నప్పటికీ చుక్కల దుప్పిలను వేటాడిన వ్యక్తులు ఎవరన్న విషయాన్ని మాత్రం అటవీశాఖ అధికారులు ఎక్కడ ప్రస్తావించలేదు. ఇక్కడే వారి పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అటవీశాఖ అధికారులు ఈ రెండు సంఘటనల్లో పట్టుబడ్డ 13 మంది నిందితుల్లో ఇప్పటివరకు ఒక్కరి పేరు కూడా ఎక్కడ ప్రస్తావించకపోవడం అనుమానాలకు మరింత బలం చేకూరుస్తుంది. లింగాపూర్ శివారులో జరిగిన ఘటనలో 9 మందిని, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం పరిసరాల్లో జరిగిన ఘటనలో 4 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న



ట్లు మాత్రమే వెల్లడించారు. అయితే బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం పరిసరాల్లో చుక్కల దుప్పిని వేటాడి చంపి మాంసాన్ని విక్రయించిన ఘటనలో బెల్లంపల్లి అటవీ రేంజ్ పరిధిలో తాత్కాలిక వాచర్‌గా పనిచేస్తున్న వ్యక్తి సంబంధం ఉన్నట్లు తెలుస్తుంది. సదరు వ్యక్తి చంద్రవెల్లి గ్రామంలో కొంతమందికి మాంసాన్ని విక్రయించినట్లు తెలిసింది. అటవీ శాఖలో తాత్కాలిక ప్రాతిపాదికన పనిచేస్తున్న వ్యక్తులు వన్యప్రాణుల వేటను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు స్థానికంగా వ్యక్తమవుతు న్నాయి. చుక్కల దుప్పిని వేటాడిన కేసులో తాత్కాలిక వాసరుగా పనిచేస్తున్న వ్యక్తి పేరు బయట పెట్టకుండా ఉండేందుకే పట్టుబడ్డ నిందితుల వివరాలను గోప్యంగా ఉంచినట్లు ప్రచారం జరుగుతుంది. వన్యప్రాణులను సంరక్షించాల్సిన ఉన్నతాధికారులు తాత్కాలిక సిబ్బంది చర్యలను పట్టించుకోకపోవ డంతో ఇలాంటి సంఘటనలు చోటుచేసుకుంటున్నా యనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయమై బెల్లంపల్లి అటవీ రేంజ్ అధికారి పూర్ణచందర్ ను వివరణ కోరగా చుక్కల దుప్పిలను వేటాడిన కేసులో ప్రమేయం ఉన్న వ్యక్తులందరినీ అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామన్నారు. ఈ సంఘటనలో తా త్కాలిక వాచర్‌గా పనిచేస్తున్న వ్యక్తి పాల్గొన్నట్లు వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని చెప్పారు. బెల్లంపల్లి అటవీరేంజ్‌లో ఒక్కరే వాచర్‌గా పనిచే స్తున్నారని, తాత్కాలిక వాచర్‌గా ఎవరూ పని చేయడం లేదని ఆయన స్పష్టతని చ్చారు. వన్యప్రాణులకు ఎవరు హాని తలపెట్టినా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

